పుడమి ఉన్నన్నాళ్లు ప్రజల గుండెల్లో
ఎన్టీఆర్ జీవించే ఉంటారు నామ
- సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్ టీ ఆర్
- గుండెల్లో చిరస్మరనీయుడు ఎన్టీఆర్
- దేశం గర్వించ నాయకుడు ఎన్టీఆర్
- ఎన్టీఆర్ స్ఫూర్తితో కేసీఆర్ సుపరిపాలన
- ఎన్ టీ ఆర్ జయంతి సందర్భంగా నామ నాగేశ్వరరావు ఘన నివాళి

2లో

తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
మంగళవారం 28-5-2024
పేజీలు :8



# పోలింగ్ ప్రశాంతం

- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి...
- ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు ..
- ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి రాజేందర్ గౌడ్....
- ఎలక్షన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు..



**సత్తుపల్లి మే 27 (ప్రజా జ్యోతి) ఆర్. సి:** ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గం మొత్తం ఓట్లు 17345 ఉండగా ఎలక్షన్ ముగిసే సమయానికి 70% నమోదయింది. పట్టణంలోని 375 పోలింగ్ బూత్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఎలక్షన్ ఎటువంటి ఇబ్బంది లేకుండా రిటర్నింగ్ అధికారి రాజేందర్ గౌడ్, కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు పరిరక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. మహిళలు పట్టభద్రులు తమ ఓటు హక్కులను చక్కగా వినియోగించుకున్నారు.



# ఎం.ఎల్.సి ఎన్నికల పోలింగ్ ప్రశాంతం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి:** ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లు ఉన్నది, అప్పటికి ఎంతమంది ఓటుహక్కు వినియోగించుకున్నది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం బయట పోలింగ్ ప్రక్రియ విధానం, ఎలా ఓటు వేయాలో వివరిస్తూ తయారుచేసిన ఫ్లెక్సీ ని పరిశీలించారు. ఓటు ప్రాధాన్యతాక్రమంలో వేయాలి కాబట్టి, ఓటు ఇన్వాలిడ్ అవకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. పట్టభద్రులు ఓటర్లు కనుక, వారు చైతన్యవంతులని, విషయజ్ఞానం ఉన్నవారని అన్నారు. నమోదైన పట్టభద్రులందరు ఓటుహక్కు వినియో గించుకోవాలన్నారు. జిల్లాలో 15 సెక్టార్లను ఏర్పాటు చేసి, ఆర్మ్ గార్డ్ తో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు, పోలింగ్ అనంతరం, ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, తిరిగి రిసిప్షన్ కేంద్రానికి చేరుకొని, అక్కడి నుండి నల్గొండలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలకు భద్రత నడుమ తరలిస్తామని ఆయన అన్నారు.



# బారులు తీరిన గ్రాడ్యుయేట్స్. ముందస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా పోలింగ్.





**కారేపల్లి,మే 27, ప్రజా జ్యోతి:** ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా సోమవారం జరిగిన ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును సింగరేణి మండల పరిధిలోని పట్టభద్రులు ప్రశాంతంగా వినియోగించుకున్నారు. మండల కేంద్రం కారేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు మూడు బ్లాకులుగా నిర్వహించడంతో గ్రాడ్యుయేట్స్ కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేవిధంగా అధికారులు ఏర్పాటు చేశారు.కారేపల్లి మండల వ్యాప్తంగా 2,794 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 1,780 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 63.70శాతం పోలింగ్ నమోదైనట్లు మండల తహశీల్దార్ సంపత్ కుమార్ తెలిపారు.కాగా మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్స్ అధిక శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మునుపెన్నడూ లేని విధంగా సింగరేణి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడితో పార్టీ అభ్యర్థుల గెలుపోటములతో పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శన.



**ముదిగొండ మే 27(ప్రజా జ్యోతి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో వారు మాట్లాడి పోలింగ్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు, ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న,ఇరుకు నాగేశ్వరరావు, మెట్టెల సతీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, నాయకులు పసుపులేటి దేవేంద్రం,సిహెచ్ ఎల్లయ్య, కందిమల్ల వీరబాబు,మట్టా రవీందర్ రెడ్డి గుండాల వెంకటప్పయ్య,మందరపు ఉపేందర్ రావు,వడ్డెల్లి వీరరాఘవులు, సిహెచ్ శివ, మందరపు శ్రీనివాసరావు, కళ్యాణ రాంబాబు, ఏలూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ బాబు చిత్రపటానికి ఎమ్మెల్యే ఘన నివాళి.



**కారేపల్లి, మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన పెద్దమ్మ బాబు ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఆయన దశ దిన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హాజరై పెద్దమ్మ బాబు చిత్రపటానికి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, నియోజవర్గ స్థాయి నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం.

**69,11% నమోదు.**

**ముదిగొండ మే 27(ప్రజా జ్యోతి) :** వరంగల్,నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ముదిగొండలో సోమవారం ప్రశాంతంగా కొనసాగి ముగిసింది.మండలంలో 2,205 మంది పట్టభద్రులు ఉండగా,1524 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.69.11% పోలింగ్ నమోదయింది.కాగా పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ బలంతు తులసి ఓటు హక్కును వినియోగించుకుంది.681మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు.





# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో



**ముదిగొండ మే 27(ప్రజా జ్యోతి):** వరంగల్,నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ముదిగొండ పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి జి గణేష్ సోమవారం సందర్శించారు.ఈసందర్భంగా పోలింగ్ సరళని అయన పరిశీలించారు.ఇంచార్జ్ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి,ఎస్సై నరేష్ తో ఆర్డీవో గణేష్ మాట్లాడి పోలింగ్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట ఎంపిడిఓ ఎస్ శ్రీధరస్వామి సిబ్బంది ఉన్నారు. సిఐ సందర్శన. ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం రూరల్ సీఐ సిహెచ్ రాజిరెడ్డి సోమవారం సందర్శించి పరిశీలించి అధికారులతో మాట్లాడారు.

# కే.వి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ.



**కారేపల్లి,మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో త్వరలో నూతనంగా ప్రారంభించబడుతున్న కె.వి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారం మండల విద్యాశాఖ అధికారి జయరాజు సందర్శించారు. మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లోని జడల కాంప్లెక్స్ లో కే.వీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఎంఈఓ జయరాజు సందర్శించి,పలు సూచనలు చేశారు.అన్ని రకాల సౌకర్యాలను, విధివిధానాలను పరిశీలించిన అనంతరం ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్ ప్రక్రియను కొనసాగించవచ్చని అన్నారు.రికగ్నిషన్ ఉన్నప్పటికీ పాఠశాల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించనట్లయితే విద్య చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎంఈఓ పాఠశాల యాజమాన్యానికి తెలిపారు.ఒకటి నుండి 5వ తరగతి వరకు నిర్వహించబడే కెవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మండల కేంద్రంలో ప్రారంభం అవుతున్నందున సుదూర ప్రాంతాలకు ఇంగ్లీష్ మీడియం చదువులకు తమ పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకో వాలని కే.వి స్కూల్ యాజమాన్యం పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**చింతకాని మే 27 ప్రజా జ్యోతి :** మండల పరిధిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి సోమవారం ఎన్నికలకు ఏర్పాట్లకు చింతకం జడ్పీఎస్సీ హైస్కూల్లో రెండు పోలింగ్ బూత్లను నిర్వహించగా పోలింగ్ బూత్ నెంబర్ 285, 286. రెండు పోలింగ్ కేంద్రాలలో కలిపి 1984 మంది ఓటర్లు ఉండగా 1470 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా పట్టభద్రులు 73.72 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు ఎన్నికల నిర్వహణను స్థానిక తహసిల్దార్ అనంతల రమేష్ బాబు పర్యవేక్షించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు స్థానిక ఎస్సై ఎస్కే నాగుల్ మీరా మరియు పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రశాంతం

**మండల వ్యాప్తంగా సుమారు 69.55 శాతం నమోదు**

**బోనకల్, మే 27, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది.సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.అయితే సాయంత్రం 4 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.ఉపఎన్నికలో మండల వ్యాప్తంగా 1971 మంది పట్టభద్రులు ఉండగా 1371మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ బూత్ 283 లో 906 పోల్ కాగా, పోలింగ్ బూత్ 284లో 665 ఓట్లు పోలయ్యాయి.మండల వ్యాప్తంగా సుమారు 69.55 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.మొత్తం 52మంది అభ్యర్థులు పోటీ చేయగా,పట్టభద్రులు ఎవరికీ పట్టం కట్టారో తెలుసుకోవాలంటే ఫలితాల కోసం జూన్ 5 వరకు వేచిచూడాల్సిందే.34 అసెంబ్లీ స్థానాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో ఉపఎన్నిక పోలింగ్ జరిగింది.



# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- కనీస వేతనం 300 నుండి 400 రూపాయలు చెల్లించాలి..
- కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలి..
- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి



**చింతకాని మే 27 ప్రజా జ్యోతి :** జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం 300 నుండి 400 రూపాయలు చెల్లించాలని కొలతలు లేకుండా వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు బడ్జెట్ కేటాయించాలంటే నిధులు లేవని అనేక కథలు చెప్తారు కానీ కార్పొరేట్ శక్తులైన అనిల్ అంబానీ ముకేశ్ అంబానికి టాటా బిర్లా విజయమాల్య లాంటి బడా బాబుల కు దేశ సంపదను తాకట్టు పెట్టి రోజు కష్టపడి కూలి చేసుకునే కార్మికులకు మాత్రం కనీస వేతనం చెల్లించాలంటే అనేక సాకులు చెప్తారని మండిపడ్డారు వ్యవసాయ కార్మికులకు ఖచ్చితంగా వేతనాలు పెంచాలి రోజు కూలి 400 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే వేతనాలు పెంచకపోతే రాస్తారోకులు ధర్నాలకు పిలుపునివ్వటం పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గద్దం కోటేశ్వరరావు దేశ బోయిన ఉపేందర్ కార్మికులు వెంకయ్య వెంకట్ రావమ్మ రమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రశాంతంగా పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక


**మండల వ్యాప్తంగా 64% పోలింగ్**

**883 మంది పోలింగ్ కు దూరం**



**తిరుమలాయపాలెం, మే 27, ప్రజా జ్యోతి :** ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మండల పరిధిలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 2468 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ కేంద్రంలో 388 పోలింగ్ బూత్ లో 791 ఓట్లు పోలుకాగా 389 పోలింగ్ బూత్ లో 794 మంది ఓటర్లు ఓటు వేయగా రెండు బూతులు కలిపి 1585 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 883 మంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు పటిష్ట, బందోబస్తు ఏర్పాటుచేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కృచేశారు పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఖమ్మం ఆర్డీవో గణేష్ ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి, తాహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా, పాన్ మాసాలపై ఏడాది పాటు సర్కార్ నిషేధం







**బోనకల్,మే 27,ప్రజాజ్యోతి:** తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో గుట్కా,పాన్ మాసాలపై మరో ఏడాది నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.పొగాకు,నికోటిన్ తో తయారు చేసే గుట్కా,పాన్ మసాలా తయారీ,అమ్మకంపై నిషేధం విధించారు.మే 24,2024 నుంచి ఒక సంవత్సరం పాటు గుట్కా,పాన్ మసాలాపై నిషేధం అమల్లో ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో అధికారులు పోస్టు పెట్టారు. గుట్కా,పాన్ మసాలా తయారీ,అమ్మకం, సరఫరా,స్టోరేజీ,పంపిణీపై ఏడాది పాటు నిషేధం విధించినట్లు ప్రకటించారు.మరి మండల కేంద్రంతో పాటు,చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లో గుట్కా,పాన్ మసాలా అమ్మకాలను అధికారులు ఏ విధంగా నియంత్రణ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి?

# ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్

**కూసుమంచి మే 27 ప్రజా జ్యోతి :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా సోమవారం జరిగిన ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును కూసుమంచి మండల పరిధిలోని పట్టభద్రులు ప్రశాంతంగా వినియోగించుకున్నారు. మండల కేంద్రం కూసుమంచి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు మూడు బ్లాకులుగా నిర్వహించడంతో గ్రాడ్యుయేట్స్ కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేవిధంగా అధికారులు ఏర్పాటు చేశారు. కూసుమంచి మండల వ్యాప్తంగా 3036 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 2141 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 70.52శాతం పోలింగ్ నమోదైనట్లు మండల తహశీల్దార్. సురేష్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.కాగా మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్స్ అధిక శాతం తమ ఓటు హక్కును



వినియోగించుకున్నారు. మునుపెన్నడూ లేని విధంగా సింగరేణి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడితో పార్టీ అభ్యర్థుల గెలుపోటములతో పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




## ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ వద్ద అభ్యర్థులను పలకరిస్తూ సందడి చేసిన బిజెపి నాయకులు

**తిరుమలాయపాలెం, మే 27, ప్రజా జ్యోతి :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులకు గుర్తులు చూపించి ఆప్యాయంగా పలకరిస్తు బిజెపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి ఓటర్లను ఓటు వేసే విధంగా విశేష కృషి చేశారు ఓటు వి నియోగించుకుంటున్న ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ధర్మాల ఉపేందర్, కొలిపొంగు మల్సూర్, మల్లారెడ్డి, భద్రం, గుండా గోవర్ధన్, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని సందర్శించిన నాయకులు

**ముదిగొండ, మే 27(ప్రజా జ్యోతి)::** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని డిసిసి జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో వారు మాట్లాడి పోలింగ్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు, ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న,ఇరుకు నాగేశ్వరరావు,మెట్టెల సతీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, నాయకులు పసుపులేటి దేవేంద్రం,సిహెచ్ ఎల్లయ్య, కందిమల్ల వీరబాబు,మట్టా రవీందర్ రెడ్డి గుండాల వెంకటప్పయ్య,మందరపు ఉపేందర్ రావు,వడ్డెల్లి వీరరాఘవులు,సిహెచ్ శివ,మందరపు శ్రీనివాసరావు,కళ్యాణ రాంబాబు,ఏలూరి భాస్కర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, సిపిఎం, సీపీఐ, టీ.జె.ఎస్, పట్టబద్రులకు కార్యకర్తలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదాసు ఉపేందర్**



**కూసుమంచి మే27 ప్రజా జ్యోతి :** శాసన మండలి వరంగల్ - ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికలలో సిపిఎం, సీపీఐ, టిజేఎస్ అనేక సంఘాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా పని చేసిన కూసుమంచి , ఖమ్మం జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, పట్టభద్రులకు ఆదరించిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదాసు ఉపేందర్ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను పరిశీలించిన ఎంఈఓ

**కారేపల్లి,మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో త్వరలో నూతనంగా ప్రారంభించబడుతున్న కె.వి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారం మండల విద్యాశాఖ అధికారి జయరాజు సందర్శించారు. మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లోని జడల కాంప్లెక్స్ లో కే.వీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఎంఈఓ జయరాజు సందర్శించి,పలు సూచనలు చేశారు.అన్ని రకాల సౌకర్యాలను, విధివిధానాలను పరిశీలించిన అనంతరం ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్ ప్రక్రియను కొనసాగించవచ్చని అన్నారు.రికగ్నిషన్ ఉన్నప్పటికీ పాఠశాల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించనట్లయితే విద్య చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎంఈఓ పాఠశాల యాజమాన్యానికి తెలిపారు.ఒకటి నుండి 5వ తరగతి వరకు నిర్వహించబడే కెవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మండల కేంద్రంలో ప్రారంభం అవుతున్నందున సుదూర ప్రాంతాలకు ఇంగ్లీష్ మీడియం చదువులకు తమ పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకో వాలని కే.వి స్కూల్ యాజమాన్యం పేర్కొన్నారు.

## పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయం ఖాయం

**పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి**





**తిరుమలాయపాలెం, మే 27, ప్రజా జ్యోతి :** నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన రాకేష్ రెడ్డి విజయం తథ్యమని పాలేరు నియోజకవర్గ బి ఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది రంగాపురం బాలకృష్ణ గౌడ్ తెలిపారు సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పట్టుభద్రుల ఓటు వినియోగించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యా వంతుడైన రాకేష్ రెడ్డి ఈ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో పట్టుభద్రుల తరపున తన గళం ఇప్పుతారని వారన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయం.

**మండల కాంగ్రెస్ నాయకులు న్యాయవాది రామ సహాయం అరవింద్ రెడ్డి**

**తిరుమలాయపాలెం మే 27 ప్రజా జ్యోతి :** ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవబోతున్నడనీ మండల కాంగ్రెస్ నాయకులు న్యాయవాది రామ సహాయం అరవింద రెడ్డి అన్నారు. మండల కేంద్రం లోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు పట్టభద్రులు ఉదయమే పోలింగ్ కేంద్రము వద్ద భారీ సంఖ్యలో చేరుకోనీ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోన్నారని, తిన్మార్ మల్లన్న ఎమ్మెల్సి ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవబోతున్నడనీ, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ ఎమ్మెల్సి ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటుకే గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, షేక్ కరీం, నల్లబెల్లి లింగయ్య, పోట్ల కిరణ్, ఉడుగు ఉపేందర్, జైపాల్ రెడ్డి, సుదర్శన్, షేక్ నజీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**కనీస వేతనం 300 నుండి 400 రూపాయలు చెల్లించాలి**

**కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి**

**చింతకాని, మే 27(ప్రజాజ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాముల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల పరిధిలో జగన్నాథపురం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం 300 నుండి 400 రూపాయలు చెల్లించాలని కొలతలు లేకుండా వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు బడ్జెట్ కేటాయించాలంటే నిధులు లేవని అనేక కథలు చెప్తారు కానీ కార్పొరేట్ శక్తులైన అనిల్ అంబానీ ముకేశ్ అంబానికి టాటా బిర్లా విజయమాల్యా లాంటి బడా బాబుల కు దేశ సంపదను తాకట్టు పెట్టి రోజు కష్టపడి కూలి చేసుకునే కార్మికులకు మాత్రం కనీస వేతనం చెల్లించాలంటే అనేక సాకులు చెప్తారని మండిపడ్డారు వ్యవసాయ కార్మికులకు ఖచ్చితంగా వేతనాలు పెంచాలి రోజు కూలి 400 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే వేతనాలు పెంచకపోతే రాస్తారోకులు ధర్నాలకు పిలుపునివ్వటం పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గడ్డం కోటేశ్వరరావు దేశ బోయిన ఉపేందర్ కార్మికులు వెంకయ్య వెంకట్ రావమ్మ రమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా సాగు ప్రణాళిక ఖరారు

ఖమ్మం వ్యవసాయం, మరికొద్దిరోజుల్లో వానకాలం సాగు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున జిల్లా వ్యవసాయ శాఖ ఎట్టకేలకు సాగు ప్రణాళిక ఖరారు చేసింది. ఈ సీజన్లో జిల్లావ్యాప్తంగా వివిధ రకాల పంటలు కలిపి సుమారుగా 7,03,676 ఎకరాల్లో రైతులు సాగుచేసే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేశారు. వీటిలో వరి 2,83,943 ఎకరాలు, మొక్కజొన్న 3,374 ఎకరాలు, కంది 1,005 ఎకరాలు, పత్తి 2,01,834 ఎకరాలు, పెసర 15,357 ఎకరాలు, మినుము 436 ఎకరాలు, వేరుశనగ 270 ఎకరాలు, చెరుకు 2,432 ఎకరాలు, మిర్చి 88,906 ఎకరాలతోపాటు ఇతర పంటలు మరో 1,06,119 ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకోవాలని మార్క్‌ఫెడ్, టీ సీడ్స్ కార్పొరేషన్‌కు ఇండెంట్లను పంపించారు.

# ఖమ్మం జిల్లాలో ముగిసిన పోలింగ్ 67.63% ఓటింగ్ జిల్లా కలెక్టర్ వి.పి గౌతవ్

**ఖమ్మం ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి:** జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఎన్నికల్లో 67.63 శాతం పోలింగ్ జరగగా, ఇందులో 34847 మంది పురుషులు, 21881మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల ద్వారా ఓటింగ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుచేసి, నూతన కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి, లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి, రోటరీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల, ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సుల సీలింగ్, రిసిప్షన్ కేంద్రానికి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి సీల్ చేయబడిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల ఫారాలు పోలీస్ ఎస్కార్ట్ తో సెక్టార్ అధికారి పర్యవేక్షణతో ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రానికి చేరుకున్నాయి. రిసిప్షన్ కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సామాగ్రిని, రిసిప్షన్ కేంద్ర సిబ్బంది



సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్ తో భద్రత నడుమ తెలంగాణ ఆర్టీసీ డిజిటి బస్సులలో నల్గొండ లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంకు రవాణా చేయబడతాయని ఆయన అన్నారు. జూన్5న నల్గొండలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాత రమా బాయి, గాయని బెల్లి లలిత వర్ధంతి

**ఖమ్మం మే 27 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సతి మణి, గాయని బెల్లి లలిత వర్ధంతి సోమవారం వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అసంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రమా బాయి, బెల్లి లలిత చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా, సంఘం గౌరవ సలహాదారులు యాక లక్ష్మి, నాగమణి లు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎదుగుదల వెనుక మాత రమా బాయి పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే మలి దశ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో బెల్లి లలిత పోషించిన పాత్ర ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిందని పేర్కొన్నారు. ప్రతి పురుషుడు విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందనే విషయాన్ని మాత రమాబాయి జీవితం మంచి ఉదాహరణగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా ప్రతి రంగంలో స్త్రీల కూ అవకాశం లభిస్తే తమ ప్రతిభను నిరూపించుకుంటారని , తెలంగాణా ఉద్యమంలో ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, గాయని బెల్లి లలిత సైతం నిరూపించారని కొనియాడారు. మాత రమాబాయి మరణించి నేటికి 89 సంవత్సరాలు కాగా, బెల్లి లలిత హ త్య గావించబడి 25 సంవత్సరాలు గడిచి పోయినా



నేటి తరం మహిళలకు వారు స్ఫూర్తి ప్రదాతలు గానే నిలిచిపోయారని తెలిపారు. మహిళల హక్కుల సాధనకు, సాధికారతకు మాతా రమా బాయి, గాయని బెల్లి లలిత చూపిన మార్గం మనకు ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల జ్యోతి, ఉపాధ్యక్షురాలు చందు, కార్యదర్శి జ్యోతి, సహాయ కార్యదర్శి లలితా బాయి, నాయకురాలు త్రివేణి, భవాని,శృతి ,ఉష ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రాయలకు నామ ఘన నివాళి

- నిబద్ధత గల నాయకుడు రాయల
- రైతు సేవలో తనదైన ముద్ర
- రాయల వెంకట శేషగిరిరావుకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి

**ఖమ్మం ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి :** డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశ దిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి ప్రజలకు చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో పని చేసినప్పటి నుంచి రాయలతో తనకున్న అనుబంధాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. రాయల నిబద్ధత గల రాజకీయ నాయకుడని కొని యాడారు. వివిధ పదవుల ద్వారా రాయల



ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఎంతో సేవ చేసి, తనదైన ముద్ర వేశారని అన్నారు. రాయల పార్టీకి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఎల్లప్పుడు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని కార్య కర్తలకు సూచించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరి. వివిధ పదవుల ద్వారా రాయల శేషగిరిరావు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. చనిపోయేంత వరకు రైతు పక్షపాతిగా ఉంటూ రైతాంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని, రైతుల కోసం ఎంతో శ్రమించారని చెప్పారు. టీడీపీలో ఉన్న ప్పుడు తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షునిగా రైతుల కోసం పాటుపడ్డారని చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ గా పని చేశారన్నారు. తర్వాత 2019 నుంచి 2023 వరకు డీసీఎంఎస్ చైర్మన్ గా పని చేసి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నేత రాయల అని నామ కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆద్యాంతం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. శేషగిరిరావు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియల్లో స్వయంగా పాడె మోసి, కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

# పుడమి ఉన్నన్నాళ్లు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ జీవించే ఉంటారు నామ



**ఖమ్మం ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి.:** పుడమి ఉన్నంత కాలం ఎన్టీఆర్ పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే ఉంటుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొంటూ ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ మేరకు నామ సోమవారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కొంత మంది మాత్రమే చరిత్ర పుటల్లోకి ఎక్కుతారని, ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.. చరిత్ర గర్వించదగ్గ మహానుభావుల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒకరని, పురాణాల్లోని రాముడు, కృష్ణుడు ఎలా ఉంటారో ఎవ్వరికీ తెలీదు. కానీ, ఏ తెలుగింటికి వెళ్లి అడిగినా ఆ రూపాల్లో ఉన్న తారక రాముడినే చూపిస్తారని తెలిపారు. దేశంలో సంక్షేమపాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని ఆ మహనీయుని స్మృతికి నివాళు లర్పించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని కొనియాడారు.. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాదన్నారు.. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని, పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలని నామ నాగేశ్వరరావు అన్నారు. పేదలకు రేషన్ ద్వారా పట్టెడన్నం పెట్టేందుకు కిలో రూపాయి బియ్యం పథకం ప్రవేశపెట్టారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమ పాలన అందించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం నినాదంతో కోట్లాది మంది పేదల హృదయాల్లో గూడు కట్టుకున్న ఎన్టీఆర్ చిరస్మరణీయుడని అన్నారు.కేసీఆర్ కూడా ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన అందించారని అన్నారు. ఎన్టీఆర్ సూర్తితో నే రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్, పేదలకు , వికలాంగులకు పెన్షన్ ఇచ్చారని చెప్పారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కేసీఆర్ కేంద్రాన్ని కోరడంతో పాటు లేఖలు రాయడం జరిగిందని చెప్పారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ సంక్షేమ పాలన అందించి, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేసి, దేశానికే దిక్సూచిగా చేశారని నామ నాగేశ్వరరావు అన్నారు.

# మధిరలో కెవిఆర్ ఆసుపత్రి నందు అరుదైన శస్త్ర చికిత్స

**విజయవంతంగా పూర్తి చేసిన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు**

**కుళ్లిపోయిన పాంక్రియాస్ తొలగింపు**

**తక్కువ ఖర్చుతో ఆపరేషన్ నిర్వహణ**

**వైద్య బృందానికి కుటుంబ సభ్యుల కృతజ్ఞత**

**మద్యపానం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యుని సూచన**



**మధిర మే 27 ప్రజా జ్యోతి :** అత్యాధునిక మరియు ఎన్నో పెద్ద ఆపరేషన్ లు జరిగే కే వి ఆర్ హాస్పిటల్ నందు మరొక కలికితురాయి వచ్చి చేరింది. మధిరకి చెందిన ఒక యువకుడు కొన్ని సంవత్సరాల నుండి పాంక్రియాటైటిస్ వచ్చి పాంక్రియాస్ కుళ్ళిపోయి విపరీతమయిన కడుపునొప్పితో బాధపడుతూ వున్నారు. వారు ఖమ్మం లోని ఒక హాస్పిటల్ లోని వైద్యులను సంప్రదించగా వారు ఆపరేషన్ కు లక్షల్లో ఖర్చు అవుతుంది అని చెప్పగా గత్యంతరం లేని పరిస్థితిలో వారు కే వి ఆర్ హాస్పిటల్ గురించి తెలుసుకొని వచ్చి డాక్టర్ రాంబాబుని కలిసి తమ సమస్యను విన్నవించుకోగా అతనికి స్కానింగ్ తీసి వారి వద్ద వున్న రిపోర్ట్స్ అన్నీ పరిశీలించి పాంక్రియాస్ కు పెద్ద కణితి వచ్చింది అని వారికి వివరించి ఆపరేషన్ చేయాలి అని తెలిపారు. ఎన్నో లక్షల్లో ఖర్చు అయ్యే ఆపరేషన్ ను వారి ఆర్థిక స్తోమత తెలుసుకొని అతి తక్కువ ఖర్చుతో ఆ పాంక్రియాస్ కు వచ్చిన కణితి ని సోమవారం ఆపరేషన్ నిర్వహించి తీసివేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించుటలో డాక్టర్ కోట రాంబాబు ఎమ్మెస్ మరియు కే వి ఆర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. తమకు ఎంతో ఖర్చు అయి దూరప్రాంతాలలో మాత్రమే జరిగే ఇలాంటి పెద్ద ఆపరేషన్ ను వారికి తక్కువ ఖర్చుతో విజయవంతం చేసినందుకు వారు డా.కోట రాంబాబుకు మరియు హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డా. రాంబాబు మాట్లాడుతూ ఇటువంటి జబ్బులు ఎక్కువగా దీర్ఘకాలంగా ఆల్కహాల్ త్రాగే వాళ్లలో వస్తుంది అని కాబట్టి ఆల్కహాల్ కి ప్రజలు దూరంగా ఉండాలి అని తెలిపారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తి కావడంతో ప్రస్తుతానికి అతని పరిస్థితి నిలకడగా ఉండి కోలుకుంటున్నాడు అని వారు తెలిపారు. పెద్ద ఆపరేషన్ లు సైతం ఇప్పుడు హాస్పిటల్ లో వున్న అత్యాధునిక పరికరాలతో ఉన్నత ప్రమానాలతో తక్కువ ఖర్చుతో ఇప్పుడు మన మధిర లోనే చేయగలగుతున్నాము అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు

# స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి



**ఖమ్మం మే 27 ప్రజా జ్యోతి** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రం లో మంగళవారం సాయంత్రం 5గం?లకు స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు సోమవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. కావున కళాపోషకులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలుగు చలన చిత్ర రంగ అగ్రశ్రేణి కథానాయకుడు, నవరసాలు పండించే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు నటించిన సినిమాల నుండి సినీ గీతాలు ప్రముఖ గాయని గాయకులతో ఆలపించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శేఖర్ బాబు, ఉపాధ్యక్షులు ఎ.పున్నయ్య, కార్యదర్శి ఎస్.ప్రకాష్, కేతినేని హరిశ్ చంద్ర, అడ్వకేట్ జెల్లా లక్ష్మీనారాయణ, అరవపల్లి లక్ష్మీనారాయణ, వెంపటి హరినారాయణ (ఎస్.బి.ఐ) పాల్గొన్నారు

# ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

**వైరా, మే 27 ( ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 12 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలనుండి ప్రారంభమైనది గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ తమ పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నియోజకవర్గ కేంద్రంలోని నాలుగు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించారు. వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, ఎస్ ఐ లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎం ఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యతగా సిరియల్ నెంబర్ లో 1 వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ సమస్యలు పరిష్కారం కావాలంటే ఉన్నత విద్యావంతుడు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ను కోరారు.

